నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 01, మే 2024
పేజీలు: 04

## ఎన్నికల్లో యువత సత్తా చాటాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



వివరాలు 02లో..

# పాలకుర్తి కాంగ్రెస్‌లో అర్ధరాత్రి అయినా.. ఆగని చేరికలు

- పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకై నియోజకవర్గ వ్యాప్తంగా చేరికలు
- బీఆర్ఎస్‌ను ఖాళీ చేసే దిశగా అడుగులేస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సిరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 30:

తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో దేవురుప్పుల మండలనికి చెందిన 35 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మిగతా 2లో..





# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

## బీఎస్పీ అభ్యర్థి కల్పన ప్రచారంలో వరంగల్ పార్లమెంట్ యువతలో నూతనోత్సాహం..



### ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న మహిళలు..

### నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా తొర్రూర్‌లో భారీ ర్యాలీ..

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 30:

నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని, వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఆధరించి ఆశీర్వదించాలని బీఎస్పీ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి పంజా కల్పన అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పంజా కల్పన గెలుపు కోరుతూ 500మంది తో పాల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మిగతా 2లో..





## పాలకుర్తి కాంగ్రెస్‌లో అర్ధరాత్రి అయినా..

# ఆగని చేరికలు



(మొదటిపేజీ తరువాయి..)

పార్టీలో చేరారు ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, యూత్ నాయకులు, యకన్న, అనిల్, సాత్విక, సోషల్ మీడియా మిత్రులు, ముఖ్య నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంజా కల్పన ఒక వ్యక్తి కాదు మీ అందరి బలంతో కూడిన శక్తిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలనలోనే మనకు సున్నం పెట్టింది. దగాకోరు దయాకర్ రావు తనకు అన్యాయం చేశారని అయినా నిరుత్సాహ పడకుండా తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నానని, మీ ప్రాంత బిడ్డను అక్కున చేర్చుకొని ఆదరించాలని కోరారు. ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటేస్తే దళిత దొర అహంకారానికి ఓటు వేసినట్టే అన్నారు. ప్రజలందరి అందరి కష్టకాలంలో పాలు పంచుకుంటానాని ఎంపీ ఎన్నికల్లో ఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి ఆదరించి ఆశీర్వదించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

గత మూడు నెలల నుండి వరంగల్ పార్లమెంట్ లోగలఏడునియోజకవర్గాల ల్లో ప్రచారం చేపడుతూ వివిధ సామాజిక వర్గాలను కలుస్తూ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకుకొనసాగుతున్నానని,



తను చేపట్టిన ఉపాధ్యాయ వృత్తిని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే ద్వేయంగా ముందుకు వచ్చి ప్రజా క్షేత్రంలో తిరుగుతూ ప్రజల ఆదరఅభిమానాలను పొందుతూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తూ తనదైన శైలిలో దూసుకెళు న్నామన్నారు. ప్రచారంలో తనకు 7 నియోజకవర్గాలలోని ప్రజలు నిరుద్యోగయువత మహిళా మణులు ముందుకొచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.తన 17 సంవత్సర ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు తనదైన శైలిలో విద్యాబోధనలు చేపట్టి వారిని ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తన వంతు బాధ్యతను వహించానని తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంతో పాటు వివిధ నియోజకవర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే తన లక్ష్యంగా భావించి వారికి గ్రూప్1 గ్రూప్2 గ్రూప్4 టెట్ ఉపాధ్యాయ ఎంట్రన్స్ లాంటి మరెన్నో ఉచిత శిక్షణ శిబిరాలతో పాటు ఉచిత భోజన వసతులను కల్పిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. దీంతోపాటు నియోజకవర్గంలోని మహిళల సాధికారిత కోసం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కుట్టు మిషన్ పనిలో తర్ఫీదును అందించి మహిళల హృదయాలలో నిలిచారని సమాజంలోని మహిళలకు నిరుద్యోగ యువతీ యువకు లకు వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వరంగల్ పార్లమెంట్ లోని సామాజిక వర్గాల సంక్షేమం కేవలం పంజా కల్పనతోనే సాధ్యమవుతుందని మేధావులు కళాకారులు నిరుద్యోగ యువతీ యువకులు, మహిళా లోకం భావిస్తూ రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పంజా కల్పన గెలుపే లక్ష్యంగా సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు, బీఎస్పి పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో యువత సత్తా చాటాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 30

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించి యువత సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి మండల,పట్టణ,వివిధ గ్రామ, యూత్ అధ్యక్షులతో పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటి లక్ష మెజారిటీ దిశగా మీరంతా పని చెయ్యాలని, కడియం కావ్యకు అఖండ మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిద్దామన్నారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని,రాష్ట్ర అభివృద్ధి మన కాంగ్రెస్ కే సాధ్యం, బిజెపి బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా పాలకుర్తి నియోజకవర్గన్నీ తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యమని,కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి యువజన కాగ్రెస్ నాయకులే కాంగ్రెస్ పార్టీకి పునాది లక్ష మెజారిటీ లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు.పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి దేశాన్ని నాశనం చేసిందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సర్వ మతాల అభివృద్ధి ధ్యేయంగా రిజర్వేషన్ల అమలు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శిం చారు. మత కల్లోలాలు తప్ప దేశాభివృద్ధిపై బీజేపీకి దృష్టి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసన బోయిన మహేష్ యాదవ్, వివిధ మండల అధ్యక్షులు హరీష్, యకేశ్, ప్రవీణ్,హరి కిష్ణ, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.





# మే డేను విజయవంతం చేయాలి

- పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు
- బిఆర్.యస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యములో ర్యాలీ







**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 30:**

మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం నందు మిర్యాలగూడ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది. ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రసంగించారు. మిర్యాలగూడ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ కమిటీ చాలా బలంగా ఉంది. ఎవరో కొంత మంది వారి స్వప్రయోజనాల కోసం వెళ్లారు. కానీ నిజమైన కార్యకర్తలు బి.ఆర్.యస్ పార్టీ జెండాను నమ్ముకొని ఉన్నారని వారందరికీ నేను అండగా నిలబడతానని, అలాగే పార్టీని ఇంకా మరింత లోతుగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదేవిధముగా మే డే సందర్భంగా మిర్యాలగూడ బి.ఆర్.యస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యములో నిర్వహించే ర్యాలీ మరియు వివిధ బి.ఆర్.యస్ పార్టీ అనుబంధ సంఘాల జెండాల ఆవిష్కరణల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నేడు జరిగే కార్యక్రమాలు మొదటగా హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గరకు వచ్చి ర్యాలీగా రైల్వే గెట్ వద్ద గల ఆటో యూనియన్ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని. తర్వాత హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల రైస్ మిల్లర్స్ డ్రైవర్లు మరియు హమాలి వర్కర్ల యూనియన్ జెండాను ఆవిష్కరించి, పక్కనే గల మినీ ట్రావెల్స్ మరియు డ్రైవర్ల యూనియన్ జెండాను ఆవిష్కరించి, అనంతరం బస్టాండ్ వద్ద గల బి.అర్.టీ.యూ ఆటో యూనియన్ కార్మికుల జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. కావున మిర్యాలగూడ బి.ఆర్.యస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ కమిటీ అధ్యక్షులు మరియు కార్యవర్గం, టౌన్ లోని వార్డుల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు రైతు విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగం, విధ్యార్ధి విభాగం, బి.సి విభాగం, యస్.సి, యస్.టీ విభాగం, సోషల్ మీడియా విభాగం, మైనారిటీ విభాగాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ అభిమానులు సకాలములో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గరకు పెద్ద సంఖ్యలో చేరుకొని మే డే ను విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, మిర్యాలగూడ ఏ.యమ్.సి మాజీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎం.పీ.పీ బాలాజీ నాయక్, కౌన్సిలర్లు ఇలియాస్, బి.ఆర్.యస్ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, నాయకులు రఘుమా రెడ్డి, ఖాజా మొయినుద్దీన్, కరీం, మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్ధ, శ్రీధర్ రెడ్డి, మాజీ జే.ఏ.సీ ఛైర్మన్ మాలి ధర్మపాల్ రెడ్డి, సాధినేని శ్రీనివాస రావు, అన్నీ వార్డుల ఇంచార్జ్ లు, నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే పట్టం కడతాం..

- జనం అడుగడుగునా బిఆర్ఎస్ నాయకులకు నీరాజనం పడుతున్న రామంతపూర్ ప్రజలు
- కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడతాం
- బిఆర్ఎస్ పార్టీ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

**నేటి ఫోకస్ న్యూస్, రామంతపూర్:**

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలు మేరకు రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో ఆనంద్ నగర్ ఓల్డ్ రామంతాపూర్ రామ్ శంకర్ నగర్ శ్రీనగర్ కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్రలో జనం అడుగడుగునా బిఆర్ఎస్ నాయకులకు నీరాజనం పట్టారు కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడతాం ఈసారి టిఆర్ఎస్ పార్టీకి పట్టం కడతామని ప్రజలు గంటపదంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బాబు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్, జాంగిర్, మహేందర్ ముదిరాజ్, దయాకర్ రెడ్డి , చాన్ పాషా, శ్రీను, ఆనంద్ యాదవ్, లింగం, రఘువీర్ రెడ్డి, మహిళలు పద్మ, లక్ష్మీ, సరిత, సుశీల, స్వర్ణలత వసంత, తదితరులు పాల్గొన్నారు.





## డిజిటల్ యుగంలో శక్తివంతంగా పనిచేస్తున్న సోషల్ మీడియా..

– మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 30:**

పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా,విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వై.సతీష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మానవ ఆవిష్కరణల్లో స్మార్ట్ ఫోన్ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మీడియా చేరుకోలేని ప్రాంతాల్లో సైతం సోషల్ మీడియా చేరుకోగలుగుతుందని అన్నారు. మన ప్రభుత్వ హయాంలో మనం చేసిన మంచి పనులు ఇంకా ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ప్రతి పోస్టును ఆయా మండలాల గ్రామాల గ్రూపులకు పంపించాలని తెలిపారు. ఇందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేయడం అవసరమని, మన పార్టీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.



## మల్లయ్య మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 30:**

పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు జంజీరాల మనోహర్ తండ్రి మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మనోహర్ కుటుంబాన్ని సందర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడని ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరువదన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య.మాజీ సర్పంచ్ లు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి,నడిగడ్డ శ్రీనివాస్,నల్లపు రాజు,ముద్దసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నికల ఖర్చు తప్పక నమోదు చేయాలి

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 30:

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, , వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24ఐ7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చు ను రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ ఫలితాల్లో ఎస్వీ మోడల్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండంట్ ఓరుగంటి శ్యామసుందర్





మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 30:

మిర్యాలగూడ నియోజకవర్గం వాసవి నగర్ లో గల యస్.వి మోడల్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల మొదటి స్థానం లో పి.సుష్మ 9.7 జి.పి.ఏ, రెండవ స్థానం లో కె. భానుప్రసాద్ 9.5 జి.పి.ఏ తో నిలిచారు. ఇరువురిని పాఠశాల కరస్పండెంట్ ఓరుగంటి శ్యామ్ సుందర్ అభినందించి పై తరగతులో ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆశీర్వాడించారు.

# పుస్తకాలు జ్ఞానానికి దారి దీపాలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పుస్తకాలు అజ్ఞానపు చీకటిని తొలగించే దారి దీపాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గత కొద్ది రోజులుగా సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన పుస్తక సేకరణలో భాగంగా వనపర్తి జిల్లాకు చెందిన ప్రముఖ కవులు వల్లభాపురం జనార్ధన,ఖాజామైనొద్దిన్ లు తమతో ఉన్న దాదాపు వేయి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ తమ ఇళ్లలో ఉన్న విలువైన పుస్తకాలు నిరుపయోగంగా ఉండకుండా చదివే ఆసక్తి గల వారికోసం వితరణ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కోవలోనే పోటీ పరీక్షలకు సంసిద్ధమౌతున్న వారి కోసం కొన్ని పుస్తకాలను సేకరించడం జరిగిందన్నారు. పుస్తక పఠనం వల్ల జ్ఞాన సము పార్జనే కాక మనో వికాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్, డా.గుంటి గోపి, వి.ప్రవీణ్, మోహన్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ ఫలితాల్లో 86.93శాతం ఉత్తీర్ణత

- డీఈవో గోవిందరాజులు



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పదవ తరగతిలో వనపర్తి జిల్లా నుండి 86.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాష్ట్ర విద్యా శాఖ ద్వారా వెలువరించిన 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు 86.93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ అని తెలిపారు. జిల్లా నుండి 6888 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరు అవ్వగా 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వనపర్తి జిల్లాలోని బి.సి. సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటూ పరీక్షలు రాసిన 297 మందికి 297 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో అమ్మాయిలు 3397 మంది ఉత్తీర్ణత సాధించగా 2591 మంది అబ్బాయిలు పాస్ అయ్యారు. వనపర్తి జిల్లాలోని కే.జి.బి.లో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్‌దే గెలుపు

- గులాబీ మయమైన నాచారం
- మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న నాచారం ప్రజలు




నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

గులాబీ మయమైన నాచారం మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారం భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో గడపగడపకు తిరుగుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మల్కాజ్గిరి అభివృద్ధి చెందాలంటే రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులకు మల్కాజ్గిరి పార్లమెంటులో ఓటు లేదని ఇద్దరు అభ్యర్థులు స్థానికేతరులే స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించాలని వారు కోరారు అనంతరం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు మంగళ హారతులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లద్ద భానుచందర్ మాదిగ, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

- వేములపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

వేములపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 30:

నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కొరకై మే ఒకటి బుధవారం రోజున నిర్వహించే వేములపల్లి మండల కార్యకర్తల సమావేశాన్ని మరియు రోడ్డు షోను విజయవంతం చేయాలని వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి మరియు ఎంపీపీ పుట్టల సునీత ఒక ప్రకటనలో తెలిపారు కావున వేములపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- తాడిపర్తి, నర్సింగాయపల్లి గ్రామస్తులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగ్గారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు మొదలయ్యాయి. గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాతి గణేష్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి అధ్యక్షతన సుమా రు 122 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా తాడిపర్తి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు జోగు శాంతన్న అనుచర వర్గంతో పాటు నర్సింగాయపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు మంగళవారం గాంధీభవన్ లో జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరం గా ఆహ్వానించారు. కాగా తాడిపర్తి గ్రామానికి చెందిన లోకారెడ్డి, చంద్రయ్య లను ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతో గణేష్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అయి నప్పటికీ వారి చేరికలు ఆగకపోవడంతో ఆయన తీవ్ర ఆసహనానికి గురై తన వర్గాన్ని పెంచుకునేం దుకు చిన్నారెడ్డితో చర్చించి భారీ ఎత్తున చేరికలకు తెర తీశారు. గ్రామంలో ముందస్తుగా బిఆర్ఎస్ నాయకులను చేర్చుకునే ముందు అందరితో చర్చించి అందరి ఆమోదంతో పార్టీలో చేర్చుకునేందుకు హామీ తీసుకుని విభేదాలకు తావు లేకుండా చేరికల కమిటీ చైర్మన్ ద్వారా పార్టీలోకి తీసుకున్నామని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ గౌడ్ తెలిపారు.

